రీవాల్యూయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 22: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యూయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ లాంగ్వేజెస్, ఎంఏ లాంగ్వేజెస్, ఓఎల్‌సీసీ, పీడీసీ తదితర కోర్సుల రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామన్నారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవా ల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.500 చొప్పున చెల్లించి, ఈ నెల 26లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో 30వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 30 లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చన్నారు.

నకలు పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఏ లాంగ్వేజెస్ కోర్సుల పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల మొదటి, రెండో సంవత్సరం బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామన్నారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1,000 చొప్పున చెల్లించి ఈ నెల 26 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఫలితాలపై చాలెంజ్ వా ల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.10 వేల చొప్పున చెల్లించి ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

బాలల విద్య సమాజ ప్రగతికి మూలస్తంభం

చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న కార్పొరేటర్ దేదీప్య

వెంగళరావునగర్, జూలై 22: బాలల విద్య సమాజ ప్రగతికి మూలస్తంభం అని వెంగళ రావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ అన్నారు. సోమవారం డివిజన్‌లోని రహ్మత్ నగర్ వీడియోగల్లి అంగన్‌వాడీ కేంద్రంలో కార్పొరేటర్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందుతున్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లలకు పాఠశాల ముందు ప్రాథమిక విద్యను అందిస్తాయని విద్య ద్వారానే పిల్లల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, మంచి నైపుణ్యాలు వికసిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్యామ్‌ముదిరాజ్, నాయకులు విజయ్ ముదిరాజ్, రజక బాలు, ఎన్.యాదగిరి పాల్గొన్నారు.

రైలు పట్టాలపై వ్యక్తి మృతి

ఖైరతాబాద్, జూలై 22 : ఖైరతాబాద్ రైల్వే గేటు సమీపంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పదంగా మృతిచెందాడు. జీఆర్‌పీ పోలీసుల వివరాల ప్రకారం.. ఖైరతాబాద్-లక్డీకాపూల్ రైల్వే స్టేషన్ల మధ్య ఓ గుర్తుతెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడి పట్టాల పక్కన పడి ఉన్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జోరా పబ్‌లో 4 గురికి పాజిటివ్

జూబ్లీహిల్స్, జూలై 22: మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా జూబ్లీహిల్స్‌లోని పబ్స్‌లో నార్కొటిక్ బ్యూరో అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఆదివారం రాత్రి జోరా పబ్‌లో నిర్వహించిన సోదాల్లో 50 మందిని పరీక్షించగా 4గురికి పాజిటివ్‌గా తేలిందని జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ కె.వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. అయితే సదరు వ్యక్తులు పబ్‌కు రాకముందే మత్తు పదార్థాలు తీసుకున్నట్లు తేలిందని వెల్లడించారు.

మూడున్నర కిలోల గంజాయి స్వాధీనం

జూబ్లీహిల్స్, జూలై 22: యూసుఫ్‌గూడలోని ఎల్‌ఎన్‌నగర్‌లోని ఓ ఇంట్లో జూబ్లీహిల్స్ పోలీసులు మూడున్నర కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం తనిఖీలు నిర్వహించిన పోలీసులు గంజాయితో పాటు 5గురిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ కె.వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.

సెల్‌ఫోన్ తీసుకొని ఉబర్ డ్రైవర్ పరార్

వెంగళరావునగర్, జూలై 22: సెల్‌ఫోన్ తీసుకొని ఉబర్ డ్రైవర్ పరారైన ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌ఆర్‌నగర్ అమీర్ ఎస్టేట్‌లోని హాస్టల్‌లో ఉండే సీహెచ్ నాగరాజు(32) ప్రైవేట్ ఉద్యోగి. ఆదివారం రాత్రి ఖైరతాబాద్ నుంచి ఎస్‌ఆర్‌నగర్‌కు వెళ్లేందుకు నాగారాజు ఉబర్ బైక్‌ను బుక్ చేసుకున్నారు. ఫోన్‌పే ద్వారా డబ్బు చెల్లించేందుకు తన ఫోన్‌లో ప్రయత్నించగా విఫలమైంది. తాను ప్రయత్నిస్తానంటూ ఫోన్ తీసుకున్న బైక్ రైడర్ ఫోన్‌తోపాటు పరారయ్యాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కదిరె కృష్ణపై ఫిర్యాదు

జూబ్లీహిల్స్, జూలై 22: వేంకటేశ్వర స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన లాయర్ కదిరె కృష్ణపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేత చికోటి ప్రవీణ్ సోమవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియోల ఆధారంగా ఫిర్యాదు చేయడంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నిరుపేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ

దుస్తులు, నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్

బండ్లగూడ, జూలై 22: కిస్మత్‌పూర్ గ్రామ మాజీ సర్పంచ్ నీరుడు శ్రీశైలం ముదిరాజ్ తండ్రి నీరుడి విఠలయ్య వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు, నోటు పుస్తకాలతో పాటు స్టేషరీ పంపిణీ చేశారు. శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నీరుడు కుటుంబ సభ్యులు పెద విద్యార్థులకు అండగా నిలవడం సంతోషకమరని స్వామిగౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కిస్మత్‌పూర్ మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్, ప్రధానోపాధ్యాయురాలు అమృత, ఉపాధ్యాయులు సక్కుబాయి, అనురాధ, నాయకులు సంగారెడ్డి, సదానంద్, సామి, సత్తయ్య, జగదీశ్, గోకరి అశోక్‌గౌడ్, కిరణ్‌కుమార్, సాయికిరణ్, నీరుడు శ్రీరాములు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా షఫీయుద్దీన్

బండ్లగూడ, జూలై 22: రంగారెడ్డి జిల్లా వైద్య అరోగ్యశాఖ అడ్మినిస్ట్రేషన్ అధికారిగా షఫీయుద్దీన్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లుతో పాటు సిబ్బంది అభినందనలను తెలిపారు.

రాజేంద్రనగర్ డీఎంగా బద్రినారాయణ

బండ్లగూడ, జూలై 22: రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా బద్రినారాయణ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శ్రీనాథ్ నల్గొండ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా బద్రినారాయణ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఉద్యోగులు తమ బాధ్యతలను విధిగా నిర్వర్తించాలని సూచించారు. ఉద్యోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. రాజేంద్రనగర్ డిపో అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

ధన్యవాదాలు తెలుపుతున్న డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

బండ్లగూడ, జూలై 22: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని బండ్లగూడ జాగీర్ మేయర్ రాజేందర్‌రెడ్డి అన్నారు. హైదర్‌షాకోట్ ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు, ఆడిటోరియం నిర్మాణానికి నిర్మాణ్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు సోమవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి ఆ సంస్థ ప్రతి నిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం పట్ల నిర్మాణ్ సంస్థ ప్రతినిధులకు డిప్యూటీ మేయర్ ధన్యవాదాలు తెలిపి, అభినందించారు. ఈ కార్యక్రమంలో టింకురెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతికూల పరిస్థితుల్లో బీమా భద్రత కల్పిస్తుందని, అనుకోని పరిస్థితుల్లో కుటుంబానికి రక్షణగా ఉంటుందని, అందుకే యజమాని తప్పనిసరిగా బీమా రక్షణ తీసుకోవాలని పంజాబ్ నేషనల్ బ్యాంక్ జోనల్ హెడ్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ అన్నారు. ఇటీవల అకాలమరణం చెందిన పీఎన్‌బీ హైదరాబాద్ జోన్ సికింద్రాబాద్ సర్కిల్‌కు చెందిన కస్టమర్ రాజేశ్ పండారే కుటుంబానికి అండగా నిలుస్తున్నట్లు వెల్లడించారు. సోమవారం రాజేశ్ సతీమణి ప్రియాంకకు రూ.95,01,186 చెక్కును సర్కిల్ హెడ్ సుజిత్‌కుమార్ ఝాతో కలిసి అందజేశారు. పీఎన్‌బీ ఏజీఎం రాజ్‌కుమార్ సిన్హా తదితరుల పాల్గొన్నారు.

– జూబ్లీహిల్స్, జూలై 22:

చెక్కులు పంపిణీ చేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

శంషాబాద్ రూరల్, జూలై 22: సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సోమవారం తన నివాసం వద్ద లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు వైద్యసహకారం అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 16 మందికి రూ.4,22,500ల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రారెడ్డి, సహకార సంఘం చైర్మన్ దావణాకర్‌గౌడ్, నీరటి రాజుముదిరాజ్, మాజీ సర్పంచ్ దండు ఇస్తారి, మల్లికార్జున్, ప్రభాకర్‌గౌడ్, సిద్ధయ్య, మైలారం రాజు, దండు శివ, చంద్రశేఖర్, శంకర్ పాల్గొన్నారు.

బహదూర్‌గూడ రైతు సమస్యలు త్వరలో పరిష్కరిస్తా

శంషాబాద్ రూరల్, జూలై 22: బహదూర్‌గూడ రైతుల సమస్యలు త్వరలో పరిష్కరిస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. శంషాబాద్ మండలంలోని బహదూర్‌గూడకు చెందిన నాయకులు, రైతులు సోమవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి భూసమస్యను పరిష్కారం చేయాలని కోరారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బహదూర్‌గూడ రైతు సమస్యల పరిష్కారం కోసం సీఎంతో కలిసి మాట్లాడినట్లు తెలిపారు. త్వరలో సమస్యను పరిష్కరించి రైతుబంధు, పట్టాదారు పాస్‌బుక్కులు ఇపిస్తానని హామీ ఇచ్చినట్లు రైతు నాయకులు వెంకటేశ్‌గౌడ్, కుమ్మరి నర్సింహా, అర్జున్, శంకర్, కుమార్ తదితరులు తెలిపారు.

ఘనంగా తొట్టెల, ఫలహార బండ్ల ఊరేగింపు

ఆషాఢ బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని మైలార్‌దేవ్‌పల్లి పరిధిలో వేడుకలు ఘనంగా జరిగాయి. వినాయక్‌నగర్‌లో తొట్టెల, ఫలహార బండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని పూజలు చేశారు. – మైలార్‌దేవ్‌పల్లి, జూలై 22:

భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

హిమాయత్‌నగర్, జూలై 22: భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికుల కోసం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూల విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. కార్మికుల హక్కులు నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. ఎన్నికల ముందు ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పేర్కొన్నారు. భవన నిర్మాణ రంగ కార్మికులకు కేటాయించిన నిధులను వారి సంక్షేమానికే ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సాయిరాంనగర్‌లో సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బండ్లగూడ, జూలై 22: ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఐదో డివిజన్ కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐదో డివిజన్ సాయిరాంనగర్‌లో రూ.55లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఆయన కాలనీవాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని అన్ని బస్తీల్లో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఫణి, కుమార్, కిషన్‌రావు, నరేందర్, రహన, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు లేకుండా చూడండి

అధికారులతో కలిసి తాగునీటి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్, జూలై 22: రహ్మత్‌నగర్ డివిజన్ యాక్సిస్ బ్యాంక్ ప్రాంతంలో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం వాటర్‌వర్క్స్ మేనేజర్ సూర్యప్రకాశ్‌తో కలిసి బస్తీలో పర్యటించారు. ఈ విషయమై వాటర్‌వర్క్స్ జీఎం హరిశంకర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లినట్లు తెలిపారు. తాగునీటి సరఫరాలో సమస్యలు లేకుండా చూడాలని కోరినట్లు చెప్పారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పటించాలి

రాధానగర్‌లో డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్ పద్మావతి

బండ్లగూడ, జూలై 22: అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ పేర్కొన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాధానగర్, నర్సారెడ్డికాలనీలో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులను ఆమె సోమవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. కోట్లాది నిధులతో చేపట్టే పనులను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించలన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు పూర్ణచంద్రారెడ్డి, శ్రీధర్‌గౌడ్, వలీ, నరసింహారెడ్డి, ఖజా పాల్గొన్నారు.

ప్రైవేటు బడులపై దౌర్జన్యం.. ఐదుగురి అరెస్టు

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 22: ప్రైవేటు పాఠశాలలను టార్గెట్ చేసుకొని విద్యార్థి సంఘాల నాయకులమని చెప్పుకుంటూ దాడులకు పాల్పడి డబ్బులు డిమాండ్ చేస్తున్న ఐదుగురు నిందితులను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్ కథనం ప్రకారం.. కాటేదాన్ వెంకటేశ్వర కాలనీలోని ఆదిత్య టాలెంట్ స్కూల్‌లోకి ఈ నెల 18న కొందరు వ్యక్తులు తెలంగాణ లీగల్ విద్యార్థులమంటూ ప్రవేశించారు. పాఠశాలలోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేయడంతో పాటు బెదిరింపులకు దిగారు. అనంతరం పాఠశాల యాజమాన్యం నుంచి డబ్బులు డిమాండ్ చేసి, వాటిని తీసుకొని అక్కడ నుంచి వెళ్లిపోయారు. పాఠశాల డైరెక్టర్ పి.సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. పాఠశాలలో ఉన్న సీసీ కెమెరాల సహాయంతో నిందితులైన కార్తీక్ అలియాస్ బాలకోటి, సబ్బీప్, లక్ష్మీకాంత్‌చారి, ప్రవీణ్ యాదవ్, పణయ్‌గౌడ్‌తో పాటు మరో ఎనిమిది మందిని గుర్తించారు. ఇందులో ఐదుగురిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. మరో ఎనిమిది మంది కోసం గాలిస్తున్నారు.

పోలీసునని చెప్పి.. బైక్‌తో పరార్

వెంగళరావునగర్, జూలై 22: పోలీసునని నమ్మించి.. బాధితుడిని పోలీస్ స్టేషన్ వరకు తీసుకొచ్చిన ఓ ఆగంతకుడు బైక్ తీసుకొని ఉడాయించాడు. ఎస్‌ఆర్‌నగర్ పీఎస్ పరిధిలో జరిగిన ఈ ఘటన వివరాలు పోలీసులు తెలిపారు. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం, మంధర్నకు చెందిన కె.నిఖిల్(21) నాలుగు రోజుల క్రితం స్విగ్గీలో డెలవరీ బాయ్‌గా చేరాడు. ఆదివారం ఉదయం మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. మైత్రీవనం బస్టాప్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి వచ్చి ఏమైందని అడిగాడు. తాను పోలీసునని సమస్య ఉంటే చెప్పమన్నాడు. మొబైల్ పోయిందని నిఖిల్ చెప్పడంతో ఎస్‌ఆర్‌నగర్ పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్తానని, ఫిర్యాదు చేయమని చెప్పాడు. నిఖిల్ బైక్ పై వెనుక కూర్చున్న ఆగంతకుడు అతన్ని ఎస్‌ఆర్‌నగర్ పోలీసు స్టేషన్ వరకూ తీసుకువెళ్లాడు. సెల్లార్‌లో పోలీసు అధికారులు ఉన్నారని తాను ఆలస్యంగా విధులకు వచ్చానని, పై అధికారులు కొప్పడతారని చెప్పాడు. నువ్వు వెళ్లి ఫిర్యాదు చేయమని, తాను ఎస్‌ఆర్‌నగర్ మెట్రో స్టేషన్ వరకు వెళ్లి స్టేషన్ రైటర్‌ను తీసుకొస్తానని నిఖిల్ బైక్ తీసుకుని వెళ్లాడు. అప్పటికే అనుమానం వచ్చిన నిఖిల్ ఓ వ్యక్తిని లిఫ్ట్ అడిగి ఆగంతకుడిని వెంబడించాడు. కానీ ఫలితం లేకపోవడంతో తాను మోసపోయానని గ్రహించి ఎస్‌ఆర్‌నగర్ పోలీసు స్టేషన్ చేరుకుని ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న డీసీ రవికుమార్

ప్రజావాణికి ఐదు ఫిర్యాదులు

బండ్లగూడ, జూలై 22: రాజేంద్రనగర్ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో డీసీ రవికుమార్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి జరిగింది. ప్రజల నుంచి ఐదు ఫిర్యాదులు అందినట్లు ఉప కమిషనర్ రవికుమార్ తెలిపారు. నాలుగు ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించినవి కాగా ఒకటి టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందినది అని పేర్కొన్నారు. వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు డీసీ తెలిపారు.

బోనాలకు ఏర్పాట్లు చేస్తున్నాం

బండ్లగూడ, జూలై 22: బోనాల పండుగ సందర్భంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న పనులను కమిషనర్ శరత్‌చంద్ర సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. బోనాల పండుగను కార్పొరేషన్ ప్రజలందరూ సంతోషంతో జరుపుకోవాలన్నారు. ఇందు కోసం అన్ని ఆలయాల వద్ద తగిన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అమ్మవారికి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయించండి

గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సాగర్‌గౌడ్

బండ్లగూడ, జూలై 22: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వార్డులో కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కార్పొరేటర్ సాగర్‌గౌడ్ గండిపేట మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ వార్డులో కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. వెంటనే స్థలం కేటాయించాలని శ్రీనివాస్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

జింఖానాలో డ్రెస్సింగ్ రూమ్ ఆధునీకరణ

హైదరాబాద్, ఆట ప్రతినిధి : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) సికింద్రాబాద్ జింఖానా క్రికెట్ స్టేడియంలో మహిళల డ్రెస్సింగ్‌రూమ్‌ను పూర్తిగా ఆధునీకరించారు. మహిళా క్రికెటర్ల సౌకర్యార్థం డ్రెస్సింగ్‌రూమ్‌తో పాటు దానికి అనుబంధంగా ఉన్న ఎనిమిది చేంజింగ్ రూమ్స్‌కు మరమ్మతులు చేశారు. వీటిని హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, కౌన్సిలర్ సునీల్ అగర్వాల్, హెచ్‌సీఏ సీనియర్ మెంబర్ ఆగమ్‌రావు, అకాడమీ డైరెక్టర్ విజయ్‌మోహన్ ప్రారంభించారు.

జేపీఎల్ షురూ..

హైదరాబాద్, ఆట ప్రతినిధి : కేఎస్‌జీ జర్నలిస్టు ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) సీజన్-1 పోటీలు సోమవారం అట్టహాసంగా మొదలయ్యాయి. ఆరాంఘర్‌లోని విజయానంద్ గ్రౌండ్స్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో 10 టీవీపై టీవీ9 ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన 10టీవీ 15 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి గాను 116 పరుగులు చేసింది. ఆ తర్వాత లక్ష్య ఛేదనలో టీవీ9 రెండు వికెట్లు కోల్పోయి విజయాన్నందుకుంది. కెప్టెన్ సాయికిశోర్(69) 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు. ఈ మ్యాచ్‌కు త్రుక్ష ఫుడ్స్ ఎండీ భరత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్‌లో ఎన్‌టీవీ 58 పరుగులతో సాక్షి టీవీపై ఘన విజయం సాధించింది.

అక్రమ నిర్మాణం కూల్చివేత

ఎర్రగడ్డ, జూలై 22: ఎర్రగడ్డ డివిజన్ సారథినగర్‌లో సర్కారు స్థలాన్ని కబ్జా చేసి నిర్మించిన ప్రహరీని రెవెన్యూ అధికారులు సోమవారం కూల్చివేశారు. సుమారు రూ.కోటి విలువైన ప్రభుత్వ స్థలాన్ని సరళ అనే మహిళ ఆక్రమించి ప్రహరీ నిర్మించిందని, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల సారథినగర్‌లో పర్యటించి పరిశీలించారు. రెవెన్యూ, బల్దియా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను రప్పించిన ఎమ్మెల్యే.. ప్లాట్ నం.30 పక్కనున్న సర్కారు స్థలం కబ్జా విషయమై ఆగ్రహం వ్యక్తం చేశారు. విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతుంటే అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని మండిపడ్డారు. కాగా సోమవారం ఆక్రమణకు గురైన 86 గజాల సర్కారు స్థలం చుట్టూ నిర్మించిన గోడను కూల్చివేశారు.

కడుపునొప్పితో విద్యార్థి ఆత్మహత్య

వెంగళరావునగర్, జూలై 22: కడుపునొప్పి భరించలేక సీఎంఏ చదువుతున్న విద్యార్థి హాస్టల్ గదిలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎస్‌ఆర్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై రాథోడ్ వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా అమరచింత మండలం, నందిమల్లకు చెందిన కొన్నూరు తరుణ్‌కుమార్‌రెడ్డి(18)సీఎంఏ ద్వితీయ సంవత్సరం చదువుతూ ఎస్‌ఆర్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటున్నాడు. రెండేండ్లుగా కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు. ఇటీవల కడుపునొప్పి కూడా అధికమయ్యింది. సోమవారం భరించలేని కడుపునొప్పి రావడంతో గండిమైసమ్మ ప్రాంతంలో బీటెక్ చదువుతున్న సోదరి సుస్మితకు ఫోన్ చేసి చెప్పాడు. కడుపునొప్పి భరించలేకపోతున్నానని చెప్పి వెంటనే ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. తరుణ్ సహచరుడు బయట నుంచి గదిలోకి వెళ్లగా తరుణ్‌కు మార్‌రెడ్డి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించాడు. సిబ్బంది వచ్చి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కేసు న